క్లుప్తంగా

ఈటలకు శుభాకాంక్షలు



భాగ్యనగర్‌కాలనీ: తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమితులైన ఈటల రాజేందర్‌ను గురువారం బీజేపీ జిల్లా కార్యదర్శి విజిత్ వర్మ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 9వఫేజులోని రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరంకృష్ణారావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్‌లో నిత్యం ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులకు సూచనలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, ఏఈ సాయిప్రసాద్ పాల్గొన్నారు.

రూ.2.5లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్‌కు చెందిన పి. రాజేశ్వరికి రూ.2.5లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, జనార్దన్‌రెడ్డి, చాంద్ పాషా, కాశీనాథ్‌యాదవ్, కరీం, దీక్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: జంతువుల నుంచి మనుషులకు రేబిస్ వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరూ తమ పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలు వేయించాలని పశువుల డాక్టర్ ప్రణీత్ రాజ్ తెలిపారు. ప్రపంచ జోనోసిస్ డేను పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ వార్డు కార్యాలయ అవరణలోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరీ, సునీల్, సుజాజ్ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రూ.3.48 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నే శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు

మూసాపేట: తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని గురువారం మూసాపేట డివిజన్ అధ్యక్షుడు పిట్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లేటెస్ట్ కమ్యూనిస్టు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్. రహమాన్, సుధాయ్, ప్రవీణ్‌కుమార్, బీజేపీ హిమాయత్‌నగర్ బీజేపీ కన్వీనర్ విక్కీసింగ్, కూకట్‌పల్లి అసెంబ్లీ మహిళా నాయకురాలు లహరి, బీజేపీ బాలాజీనగర్ జనరల్ సెక్రటరి ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

- పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు
- డివిజన్ల సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రాలు
- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అమయ్‌కుమార్



కలెక్టర్ అమయ్ కుమార్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్లు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గ కార్పొరేటర్లతో గురువారం కలెక్టర్ అమయ్ కుమార్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ప్రభుత్వ స్థలాల కేటాయింపు, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.

- అందులో భాగంగా అల్లాపూర్, బోయినపల్లి ఖాళీ స్థలాల్లో ప్రభుత్వ పాఠశాలలకు అనుమతి ఇవ్వాలని కోరారు. సొంత నిధులు, సీఎస్ఆర్ నిధులతో భవనాలు నిర్మించేందుకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. బాలాజీనగర్ డివిజన్ సేవాలాల్‌నగర్‌కు చెందిన నిరుపేదల ఇళ్ల క్రమబద్ధీకరణ విషయమై చర్చించారు.
- సత్వరమే ఇళ్ల క్రమబద్ధీకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 59 జీవో ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకణకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులుకు చార్జీలు తగ్గించే విషయమై పరిశీలించి వారికి తగిన న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు. బోయినపల్లి డివిజన్ హస్మత్‌పేటలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలిపారు.
- దళితబంధు, బీసీ బంధు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలను సత్వరమే పరిశీలించి త్వరలో వారికి లబ్ధి చేకూరేటట్లు చూడాలని కోరారు.
- కూకట్‌పల్లి భూదాన్ భూముల్లో ఇళ్ల పట్టాలిస్తామని నిరుపేదలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా అన్ని పెండింగ్ బిల్లులపై చర్చించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.
- ఈ సందర్భంగా కార్పొరేటర్లు తమరి డివిజన్‌లోని సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలెక్టర్ అమయ్ కుమార్, డీఈఓ విజయకుమారి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.
- ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు, ఎంఆర్‌ఓ గోవర్ధన్, కార్పొరేటర్లు ముద్దం నరసింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబిహా బేగం, పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూములు క్రమబద్ధీకరించాలి

- బాలానగర్: ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్ స్థానికంగా ఉన్న పేదలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీఓ.58 కింద లబ్ధిదారులుగా దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్‌కు వివరించారు. గతంలో ఆ స్థలాలు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆధీనంలో ఉన్నందున క్రమబద్ధీకరణ జరగలేదన్నారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్టు అథారిటిటీ వారు తమ హద్దులను క్షుణ్ణంగా నిర్ధారించారని తెలిపారు. ఆ భూమి ఎయిర్‌పోర్టు అథారిటీ వారికి చెందినది కానందున ప్రస్తుతం 58 జీవో ప్రకారం లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ చేసి కన్వీనియన్స్ డీడ్ జారీ చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే స్థానిక ఎంఆర్‌ఓకు తగిన చర్యలతో కూడిన సర్వే చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారని తెలిపారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

మూసాపేట: జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మూసాపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నూతన భవనాన్ని నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. మూసాపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత భవనం సరిపోవటం లేదని పేర్కొన్నారు. ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థులకు నూతన భవనం నిర్మించాలని కలెక్టర్‌ను కోరారు.

– మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

డివిజన్‌లో 25పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్‌లో 25 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ అమయ్‌కుమార్‌ను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. డివిజన్‌లో ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి, మోడ్రన్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోకవాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విశాలమైన స్థలంలో పాఠశాలల నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. అందుకు డివిజన్‌లో ఖాళీ స్థలలను పరిశీలించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

– కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



పీజేఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నే శ్రీనివాసరావు

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన గొప్ప దార్శనికుడని కొనియడారు.

– కూకట్‌పల్లి



బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బాలానగర్‌లో..

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాస కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, నాయకులు దామోదర్‌రెడ్డి, పోతుల రాజేందర్, రమేష్, నవీన్, ధర్మారెడ్డి, దిలీప్, రామరాజు, రామచంద్ర, బాలాజీ, సాయి మురళీ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భూగర్భ వాటర్ పైపులైన్ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష బాబూరావు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నం.1 – 5 వరకు, 3వ ఫేజు ఎల్ఐజీ ఫ్లాట్స్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష బాబురావుతో కలిసి గురువారం రూ.80లక్షల నిధులతో చేపట్టనున్న భూగర్భ వాటర్ పైపులైన్ పనుల కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మంచినీరు, వరదనీరుకు సంబంధించిన ఇబ్బందులు ఎక్కడా కలగకుండా పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగానే భూగర్భ పైపులైన్లు నిర్మిస్తూ వస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణారావు కృషితో డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రాధాన్యత చూపుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, వాటర్ వర్క్ జీఎం ప్రభాకర్, డీజీఎం శంశీర్, మేనేజర్ వైష్ణవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాయకులు పవన్‌కుమార్, పాతూరి గోపి, రంగమోహన్, నాగేశ్వరరావు, ధనలక్ష్మీ, తిరుపతి రావు, నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు, జాన్‌మోజెస్, దినేష్ నాయుడు, పాపారాయుడు, జగదేవి, వాసు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే కృష్ణారావుకు మా మద్దతు ఉంటుంది'

కూకట్‌పల్లి: కాపు ఉద్యమనేత వంగవీటి రంగా విగ్రహాన్ని కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్‌స్టాండ్‌లో ఏర్పాటు చేసినందుకు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కాపు నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాపు నేతలు మాట్లాడుతూ.. వంగవీటి రంగా విగ్రహ ఏర్పాటుకు దశాబ్దాలుగా ఎదురు చూశామన్నారు. ఎంతోమంది మాట ఇచ్చినా నెరవేర్చలేదని అన్నారు. ఆయన విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముందుకొచ్చి ఆవిష్కరించడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యేకు కాపుల పూర్తి మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తిరిగి ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు అడసుమిలి వెంకటేశ్వరరావు, కూకట్‌పల్లి కాపు సంఘం అధ్యక్షుడు మోటేపల్లి భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలి

బాలానగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ కోరారు. ఈనెల 4 నుంచి 13 వరకు తలపెట్టిన జీపు జాతాకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలను వెంటనే సవరించాలని, 26 వేలుగా కనీస వేతనంగా నిర్ణయించాలన్నారు. రోజుకు 8గంటలు వారానికి 5 పనిదినాలు ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలైన పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు అమలు చేయాలన్నారు. బాలానగర్ పారిశ్రామిక ప్రాంత కార్మికులను కట్టు బానిసలుగా చూస్తూ కార్మిక చట్టాలను పట్టించుకోవటం లేదన్నారు. సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, కార్మికులు శ్రీనివాస్, లక్ష్మి, వనిత, సబిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి



శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతిని గురువారం ఆల్విన్‌కాలనీలోని పటేల్‌కుంట పార్కు బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖండ భారతావనిలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే నినాదం ఉండాలని గట్టిగా చెప్పిన గొప్ప మహనీయుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. జాతీయ సమగ్రత, దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసే నాటి నెహ్రూ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. దేశం మొత్తం ఒక్కటే భారత రాజ్యాంగం అమలు చేస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్, నాయకులు కమలాకర్‌రెడ్డి, నర్సింగ్‌యాదవ్, నరసింహాచారి, ఆంజనేయులు యాదవ్, సీతారామరాజు, రఘు, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, సందీప్‌గౌడ్, సుధాకర్, సురేష్, అనిత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



సినీ తారల సందడి

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన ప్రముఖ దుస్తుల షోరూమ్ నార్సింగ్ 60వ వార్సికోత్సవం గురువారం సందడిగా జరిగింది. కుకట్‌పల్లిలోని నార్సింగ్ షోరూమ్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఔత్సాహిక సినీతారలు శ్రియ, కుషిత కల్లపులతో పాటు పలువురు మోడల్స్ సరికొత్త డిజైనర్ దుస్తులను ధరించి తళుక్కుమన్నారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ సంజయ్ సింఘానియా తదితరులు పాల్గొన్నారు.



రూ.30-40 లక్షలు చెల్లించాలని నోటీసులిస్తారా?

- తక్షణమే ఇచ్చిన నోటీసులు వెనక్కు తీసుకోవాలి
- స్పందించకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం
- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: ప్రభుత్వ స్థలాలు, షెడ్లు, ఇళ్లు జోఓ. 59 కింద క్రమబద్ధీకరిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేసి గెలిపించాక మాట మార్చి అమాయక ప్రజలతో ఆడుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ మండిపడ్డారు. గురువారం ఆయన కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ హనుమాన్ దేవాలయంలో ఎంఆర్‌ఓ ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని రోజులుగా డబ్బులు కట్టకపోతే ఇళ్లు కూలుస్తామని.. ప్రభుత్వమే మీ ఇళ్లను జప్తు చేస్తుందని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.

- దాదాపు 300 మంది పాపిరెడ్డినగర్, హనుమాన్‌నగర్, దీనబంధుకాలనీ, ప్రగతినగర్, వెంకటేశ్వర్ కాలనీలకు చెందిన వారికి నోటీసులు ఇచ్చి డబ్బులు వసూలు చేయాలనుకోవటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పేద ప్రజలందరికి అండగా ఉంటామని దీనిపై న్యాయపోరాటం చేసి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల బండారం బయటపెడదామని ప్రజలకు ధైర్యం చెప్పారు.
- ఒక్కో ఇంటికి రూ.30 – 40 లక్షలు చెల్లించాలని నోటీసులు అందించి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. తక్షణమే ఇచ్చిన నోటీసులు వెనక్కు తీసుకోవాలన్నారు. లేకుంటే కలెక్టరేట్, రెవెన్యూ కార్యాలయాలను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రామరాజు, భూపాల్‌రెడ్డి, పర్వతాలు యాదవ్, వెంకటేష్, శ్రీనివాస్ పటేల్, శ్రీధర్ పటేల్, బాలు యాదవ్, రాజిరెడిడ్డ, గోవర్ధన్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



పలు కాలనీ వాసుల సమావేశంలో పాల్గొన్న రవికుమార్‌యదవ్ తదితరులు